



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
డిసెంబర్ 13, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## జమిలికి సై

ోక్‌సభ, అన్ని అసెంబ్లీలకు ఒకేసారి పోలింగ్

ెండు సవరణ బిల్లులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

చ్చేవారమే పార్లమెంటులో ప్రవేశపెట్టే చాన్స్.. వెంటనే జేపీసీకి వెళ్తుందంటున్న బీజేపీ వర్గాలు

2 బిల్లులను పార్లమెంటు ఆమోదిస్తే చాలు.. తొలిబిల్లుకు ఉభయసభల్లో 2/3 మెజారిటీ అవసరం

స్థానిక సంస్థలను చేర్చే ఆలోచనకు విరామం

ంగం రాష్ట్రాల ఆమోదం అవసరమవడం వల్లే..

బిల్లులను చూసి స్పందిస్తామన్న కాంగ్రెస్

జమిలి కన్నా పెద్ద సమస్యలున్నాయని వ్యాఖ్య

2లో

## మిలిటెంట్ తరహాలో ముందుకు..

### మళ్లీ ఉద్యమం తరహా వ్యూహాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదును



కాంగ్రెస్ ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామనే భావన

జనం స్పందనకు అనుగుణంగా పార్టీ కార్యాచరణ

బీజేపీ వైపు జనం మొగ్గుచూపడం లేదనే అభిప్రాయం

అసెంబ్లీ స్పీకర్‌పై అవసరమైతే వాయిదా తీర్మానం

ఫిబ్రవరి నెలాఖరులో పార్టీ సత్తా చాటేలా భారీ బహిరంగ సభ

వచ్చే ఏడాదంతా పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాలని నిర్ణయం

ప్రెస్‌మీట్లు, ప్రకటనలే కాకుండా..జనంలోకి నేరుగా వెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని సూచన

2లో

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో ఇకపై దూకుడుగా పోరాటాలు చేపట్టా లని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నిర్ణయించింది. కొత్త ప్రభుత్వం కుదురుకుని పనిచేసేందుకు సరిపడా సమయం ఇచ్చా మని భావిస్తోంది. ఇక ముందు పూర్తిస్థాయిలో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని.. ఒకవైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే, మరోవైపు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసిన మంచిని వివరించాలని నిర్ణయించింది.




## ప్రభుత్వ ఆస్పత్రుల్లో తనిఖీకి టాస్క్‌ఫోర్స్

పరికరాలు, మందుల లభ్యత, ఫైర్ సేఫ్టీ తదితరాల తనిఖీ

నిర్లక్ష్య అధికారులపై కొరడా

నిర్దేశిత సమయంలో పరికరాలకు రిపేర్లు చేయకపోతే కాంట్రాక్టర్‌పై చర్యలు

మంత్రి రాజనర్సింహ వెల్లడి



## ధరణి పోర్టల్ తాత్కాలిక బంద్

### 16వ తేదీ ఉదయం వరకు..

### డేటాబేస్ వెర్షన్ అప్‌గ్రేడ్ వల్లే..

హైదరాబాద్, డిసెంబరు 12 : ధరణి పోర్టల్ సేవలు సాంకేతిక కారణాల రీత్యా నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉండవని ప్రధాన భూ పరిపాలనా కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. 12వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటల నుంచి 16వ తేదీ సోమవారం ఉదయం వరకు సేవలు అందుబాటులో ఉండవని తెలిపింది. ధరణి పోర్టల్ డేటాబేస్ వెర్షన్ అప్‌గ్రేడ్ చేస్తున్నందున ఈ అంతరాయం ఏర్పడిందని పేర్కొంది. సాంకేతిక సమస్యల వల్ల తలెత్తిన అసౌకర్యానికి చింతిస్తున్నామని, సోమవారం ఉదయం నుంచి సేవల పునరుద్ధరణ ఉంటుందని వివరించింది. ధరణి పోర్టల్ డిసెంబరు 1 నుంచి జాతీయ సమాచార కేంద్రం(ఎన్ఐసీ) నిర్వహణలోకి వచ్చిన విషయం విదితమే.



## అనుమతులు నిధులు ఇవ్వండి

### హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మించండి

ఆర్ఆర్ఆర్‌కు సాంకేతిక, ఆర్థిక అనుమతులివ్వండి

హైదరాబాద్-విజయవాడ రోడ్డును విస్తరించండి

రూ.1.63 లక్షల కోట్ల ప్రాజెక్టులకు సహకరించండి

సింగరేణికి బొగ్గు గనులు రాష్ట్రానికి కేవీలు ఇవ్వండి

కేంద్ర మంత్రులు గడ్కరీ, కిషన్‌రెడ్డి, ధర్మేంద్రకు

సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి నేడు

అధిష్ఠానంతో భేటీ మంత్రివర్గ విస్తరణపై చర్చ!

న్యూఢిల్లీ, :దేశ రాజధానిలో సీఎం రేవంత్‌రెడ్డి గురువారం బిజీబిజీగా గడిపారు. మధ్యాహ్నం జైపూర్ నుంచి ఢిల్లీ చేరుకున్న ఆయన.. సాయంత్రం తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో కలిసి కేంద్ర మంత్రులు గడ్కరీ, కిషన్‌రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టుల గురించి వివరించి, నిధులు, అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగు

(మిగతా 2వ పేజీలో)



## హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు

హైదరాబాద్ సిటీ: మూసీ నదికి ఇరువైపులా నివాసాల మార్కింగ్, కూల్చివేతలతో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కి సంబంధం లేదని కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. పలు సంస్థలు పనిగట్టుకొని హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. హైడ్రాకు సంబంధం లేని విషయాలపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రంగనాథ్ హెచ్చరించారు. రామంతాపూర్ లో ఓ ఆటో డ్రైవర్ గుండెపోటుతో మరణించగా.. మూసీ పునరుజ్జీవంలో భాగంగా ఇంటిని మార్క్ చేశారన్న ఆందోళనతో చనిపోయారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో రంగనాథ మూసీ మార్కింగ్, కూల్చివేతలపై మరోసారి స్పష్టతనిస్తూ హైడ్రాకు సంబంధం లేదని పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో మరో 10 అంశాలు


8 2.32 లక్షల దరఖాస్తుల అప్‌లోడ్

'ప్రజాపాలన'లో దరఖాస్తు చేసుకోని వారికీ చాన్స్

సంక్రాంతిలోగా వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరిస్తాం

31వ తేదీలోగా మంత్రి వర్గ విస్తరణ

మీడియాతో చిట్‌చాట్‌లో పొంగులేటి

# భక్తిశ్రద్ధలతో శివదీక్ష పూర్తి చేసి ఇరుముడి కట్టుకొని శ్రీశైలం బయలుదేరిన ముద్ద గోని సతీష్ గౌడ్ శివ గురు స్వామి

ఎల్బీనగర్ 12 డిసెంబర్ : శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ శివ గురు స్వామి ఆధ్వర్యంలో 50 శివ స్వాములు ఇరుముడి కట్టుకొని శ్రీశైల యాత్రకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికి తరలి వెళ్లారు. బ్రహ్మచర్యం పాటించి ఒంటిపూట భోజనం, భక్తిశ్రద్ధలతో నిత్యం శివనామ స్మరణం తో 41 రోజుల పాటు మండల దీక్షను పూర్తి చేసుకుని సాహెబ్ నగర్ లోని ప్రాచీన శివాలయంలో భక్తిశ్రద్ధలతో ఇరుముడి కట్టుకున్నారు. ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ శివ గురు స్వామి పుట్టినరోజు సందర్భంగా స్వాములతో పాటు సతీష్ గౌడ్ అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా శాలువాలతో సత్కరించి పూలతో అభిషేకం చేశారు. శివనామ స్మరణంతో శివ స్వాములు శ్రీశైల యాత్రకు భక్తిశ్రద్ధలతో తరలి వెళ్లారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులు తీసుకోవడం కోసం శ్రీశైలం యాత్రకు పుట్టినరోజు సందర్భంగా శివదీక్ష పూర్తిచేసి యాత్రకు తరలి వెళ్తున్నట్టు శివ గురు స్వామి సతీష్ కుమార్ గౌడ్ తెలిపారు.



# విశ్వవిజేతగుకేష్



సింగపూర్: భారత టీనేజ్ గ్రాండ్ మాస్టర్ గుకేష్ దొమ్మరాజు ప్రపంచ చెస్ చాంపియన్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల పిన్నవయసులోనే చెస్ రారాజుగా అత్యంత అరుదైన ఘనతను అందుకొన్నాడు. 18వ వరల్డ్ చాంపియన్‌షిపలో భాగంగా.. 14 రౌండ్లపాటు హెూరాహెూరీగా సాగిన పోరులో డిఫెండింగ్ చాంపియన్, చైనాకు చెందిన డింగ్ లిరెన్ (32)ను గుకేష్ 7.5–6.5 పాయింట్ల తేడాతో ఓడించాడు. టోర్నీ నిబంధనల ప్రకారం తొలుత 7.5 పాయింట్లు సాధించిన ఆటగాడిని విజేతగా ప్రకటిస్తారు. గురువారం నాలుగు గంటలపాటు జరిగిన 14వ, ఆఖరి క్లాసిక్ రౌండ్‌లో 58 ఎత్తుల్లో లిరెన్ ఆటకట్టించిన దొమ్మరాజు విశ్వకిరీటాన్ని అందుకొన్నాడు. టోర్నీ ఆరంభానికి ముందు భారత జీఎంను ఫేవరెట్‌గా పరిగణించినా.. తొలి రౌండ్‌లోనే షాకిచ్చిన లిరెన్ తనను ఏమాత్రం తక్కువగా అంచనా వేయొద్దన్న హెచ్చరికలు పంపాడు. కానీ, కీలక గేమ్ డ్రా దిశగా సాగుతున్న క్రమంలో.. లిరెన్ చేసిన ఒక్క తప్పిదాన్ని గుకేష్ తన విజయానికి మెట్టుగా మార్చుకొన్నాడు. 1985లో రష్యన్ చెస్ లెజెండ్ గ్యారీ కాస్పరోవ్ (22 ఏళ్ల 6 నెలల 27 రోజులు) పిన్నవయసులో చాంపియన్‌గా నిలవగా.. ఆ రికార్డును గుకేష్ (18 ఏళ్ల 8 నెలల 14 రోజులు) బద్దలుకొట్టాడు. ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ ఘనతను సాధించిన రెండో భారతీయుడిగా దేశ ప్రజలను ముగ్ధులను చేశాడు. 2013లో విషీ విజేతగా నిలవగా.. దశాబ్దం తర్వాత గుకేష్ అద్భుతం చేశాడు. 13వ రౌండ్ ముగిసేసరికి చెరో 6.5 పాయింట్లతో నిలిచిన గుకేష–లిరెన్‌కు 14వ రౌండ్ అత్యంత కీలకం. క్లాసిక్ గేమ్‌లో ఎంతో పట్టున్న దొమ్మరాజుకు టోర్నీ టైబ్రేక్ దారితీస్తే మాత్రం ఎంతో సంక్లిష్టమయ్యేది. ఈ నేపథ్యంలో తీవ్ర ఒత్తిడి మధ్య నల్లపావులతో ఆడిన గుకేష్ ఆది నుంచే దీటుగా ఎత్తులు వేస్తూ ప్రత్యర్థిని ఇరుకునబెట్టే ప్రయత్నం చేశాడు. తెల్లపావులతో ఆడిన డింగ్.. జుకర్‌టార్ట్ ఓపెనింగ్‌తో ఆరంభించాడు. దీనికి గుకేష్ కింగ్స్ రివర్స్‌డ్ గ్రెన్‌ఫెల్ట్ ఓపెనింగ్ ప్యాట్రన్‌తో దీటుగా బదులిచ్చాడు. గత రౌండ్లలో ఆరంభంలో ఎత్తులు వేయడానికి ఎంతో సమయం తీసుకొన్న లిరెన్ ఈ రౌండ్‌లో చకచకా పావులు కదిపాడు. బదులుగా గుకేష్ కూడా కౌంటర్ మూవ్స్‌తో టైమ్ కంట్రోల్ గేమ్ ఆడాడు. ఇద్దరూ మధ్య బోర్డులో ఆధిక్యం కోసం తీవ్రంగా ప్రయత్నించారు. 32 ఎత్తులు ముగిసే సరికి ఇద్దరి వద్ద చెరో బిషప్, రుక్ మాత్రమే మిగిలున్నాయి. అయితే, గుకేష్ వద్ద ఒక్క పాన్ అదనంగా ఉంది. ఈ క్రమంలో 40 ఎత్తులు పూర్తయ్యే సరికి.. చాలా మంది విశ్లేషకులు ఫలితం టైబ్రేక్‌కు మళ్లుతుందన్న ఊహాగానాలు చేశారు.

# జమిలికి సై

(మొదటి పేజీ తరువాయి)

సభల్లో బిల్లులను ప్రవేశపెట్టి, వెంటనే సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) పరిశీలనకు పంపుతారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయంపైనా స్పష్టతనివ్వలేదు. తదుపరి సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా జమిలి ఎన్నికల రూపంలోనే జరుగుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి. ఒకే దేశం ఒకే ఎన్నికల దిశగా ఎంతోకొంత ముందుకు వెళ్లాలని కృత నిశ్చయంతో ఉన్న ప్రభుత్వం ఇందుకు జేపీసీ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈసారి పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల విషయంలో మాత్రం కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోలేదు. స్థానిక ఎన్నికలను తర్వాత దశలో పరిశీలిస్తారని బీజేపీ వర్గాలు తెలిపాయి. జమిలి కోసం మొత్తం ఆరు బిల్లులు పెట్టాల్సి ఉండగా ప్రస్తుతం రెండింటికే పరిమితం అవుతున్నారు. తర్వాత దశల్లో అవి కూడా వీటికి జత చేరతాయని అంటున్నారు. తొలి బిల్లులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 83(పార్లమెంటు కాలపరిమితి), ఆర్టికల్ 172(అసెంబ్లీ కాలపరిమితి)లను సవరిస్తారు. ఇందుకు ఉభయ సభల్లో హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో మూడింట రెండు వంతులు అంటే 361 మంది సభ్యుల మద్దతు కావాలి. ఎన్డీయే కూటమి బలం 293 మాత్రమే. వైసీ పీ, బీజేడీ, అన్నాడీఎంకే మద్దతు ఇచ్చినా 2/3 చేరుకోవడం అసాధ్యం. రాజ్యసభలోనూ 154 మంది ఎంపీల మద్దతు కావాలి. ఎన్డీయే బలం నామినేటెడ్ సభ్యులు కలుపుకొని 119 మాత్రమే. అంటే, ఉభయ సభల్లో బిల్లు నెగ్గడం అంత తేలికేమీ కాదని చెబుతున్నారు.

**లోక్‌సభ, అసెంబ్లీ జమిలిపైనే దృష్టి**

లోక్‌సభ, అసెంబ్లీలకు మాత్రమే జమిలి ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించాల్సిన అవసరం ఉండదని కేంద్రం భావిస్తోంది. స్థానిక ఎన్నికలను వాటితోపాటు కలిపితే కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీల్లోనైనా అమోదం పొందాల్సి ఉంటుందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపైనే పూర్తి దృష్టి కేంద్రీకరించాలని మోదీ ప్రభుత్వం భావిస్తున్నట్టు ఈ వర్గాలు తెలిపాయి. మూడు నెలల క్రితం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సమర్పించిన నివేదికలో లోక్‌సభ, అసెంబ్లీలతో పాటు స్థానిక సంస్థలకూ ఒకేసారి ఎన్నికలు జరపాలని, దేశవ్యాప్తంగా ఒకే ఓటర్ల జాబి తా రూపొందించాలని సిఫారసు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలను కూడా చేర్చాలంటే 324(ఎ) పేరుతో ఆర్టికల్‌ను చేర్చాలని చెప్పింది. దీనికి సగం రాష్ట్రాల శాసనసభల ఆమోదం అవసరం. దీన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టారు. కోవింద్ కమిటీ మూడు రాజ్యాంగ అధికరణలకు, మూడు చట్టాలకు కలిపి మొత్తం 18 సవరణలు సూచించింది. ప్రభుత్వ పాలన సాఫీగా జరగడానికి జమిలి ఎన్నికలు అవసరమని తాము భావిస్తున్నట్టు బీజేపీ చీఫ్ విఫ్ సంజ య్ జైశ్వాల్ తెలిపారు. ప్రతి కొద్ది నెలలకు ఎన్నికలు జరగడం వల్ల ప్రభుత్వ సమర్థత తగ్గిపోతుందని, అధికారులు, రాజకీయ నాయకులు నిరంతరం ఎన్నిక ల ప్రక్రియలో తలమునకలై ఉంటారని, సంక్షేమ పథకాలు అమలు చేయడం సాధ్యం కాదని జైశ్వాల్ చెప్పారు.



# అనుమతులు నిధులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థిక అనుమతులు వెంటనే ఇవ్వాలని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2017లోనే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని 161ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని గుర్తుచేశారు. ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందన్నారు. ఇక దక్షిణ కాశీగా పేరొందిన శ్రీశైలాన్ని హైదరాబాద్‌తో అనుసంధానించే ఎన్‌హెచ్–765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని వివరించారు. అటవీ, పర్యావరణ శాఖ నిబంధనల ఫలితంగా ఆ మేరకు రహదారి అభివృద్ధికి ఆటంకంగా ఉందని, కేవలం పగటి పూట మాత్రమే రాకపోకలు సాగించాల్సి వస్తోందని తెలిపారు. అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, ఇందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్–విజయవాడ (ఎన్‌హెచ్–65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణలోని రెండో పెద్ద నగరమైన వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. తెలంగాణ–ఛత్తీసగఢ్‌ను అనుసంధానించే ఎన్‌హెచ్–63 (16) రహదారి వరంగల్, హన్మకొండ నగరాల మధ్యగా వెళుతోందని, దాన్ని నగరం వెలుపలి నుంచి మంజూరు చేయాలని కోరారు. పర్వత్‌మాల ప్రాజెక్ట్‌లో యాదాద్రి ఆలయం, నల్లగొండలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వేలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లాలో ఎన్‌హెచ్–65 పక్కన 67 ఎకరాల్లో ట్రాన్స్‌పోర్ట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని కోరారు.

**అభివృద్ధి పనులకు సహకరించండి..**

తెలంగాణలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆర్ఆర్ఆర్, హైదరాబాద్ మెట్రో ఫేజ్–2తోపాటు హైదరాబాద్, వరంగల్‌లో సీవరేజీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్, సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపు సహా పలు అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. మొత్తం రూ.1.63 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం నుంచి కావాల్సిన చేయూతపై చర్చించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని, త్రైపాక్షిక ఒప్పందం పూర్తయినా ఇప్పటికీ ఎన్‌హెచ్ఏఐ అనుమతి ఇవ్వలేదని చెప్పారు.



## రాజరాజేశ్వర నాగలయం హుండీ ఆదాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 12 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం శ్రీ రాజరాజేశ్వర నాగలయం కొత్తపేట హుండీ లెక్కింపు లో హుండీ ఆదాయం (2,19,518)రెండు లక్షల పంతోమ్మిది వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు వచ్చి ంది అని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రాజమౌళి, ఈవో విక్రమ్ గౌడ్, అర్చకులు రాజేశ్వర శర్మ. చైర్మన్ దానవేణి రాము యాదవ్. బత్తిని రాజేశం, కాటిపెల్లి రాజశేఖర్, గణవేణి అశోక్, మాదాసు మహేష్, బోదాసు రాజరెడ్డి, పల్లపు వెంకటి, సత్తయ్య, ఏనుగు నాగిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రబీ సీజన్ ప్రారంభం అయింది...ఖరీఫ్ పెట్టుబడి సాయం అందకపాయే



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 12 : తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు పెట్టుబడి సాయం ఎకరాన ఏడాదికి 15000 ఇస్తానని వాగ్దానం చేసింది. ఒకపంట చేతికొచ్చి మరోపంటకు రైతులు సన్నద్ధం అవుతున్నా ఇంకా రైతుభరోసా డబ్బులు ఖాతాల్లో జమచేయకుండా జాప్యం చేస్తోంది. రైతులకు సన్నవడ్లకు బోనస్ ప్రకటించినప్పటికీ మద్దతు ధర మరియు బోనస్ తో కలిపి కూడా మార్కెట్ ధరను అందుకోలేక రైతులకు నిరాశనే మిగిలింది. పంట దిగుబడి రాదు అనితెలిసి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కొరకు సన్నవడ్లు సాగు చేయగా రైతులు, గిట్టుబాటును పొందలేక పోయారు. ప్రభుత్వం రైతులతో పెట్టుబడి సాయం పై అభిప్రాయం, విధివిధానాలు ఖరారు కోసం, సర్వే పేరిట జాప్యం చేస్తూ ఉంటె రైతులకు నిరాశనే మిగిలింది. ఈ పంటకైన త్వరగా ఖాతాలో జమ చేయాలని రైతు నాయకులు మెక్కోండ రాంరెడ్డి కోరారు.



## సీఎం కప్ క్రీడా పోటీలలో విస్డం హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 12 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా రాయికల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ రాయికల్ అర్బన్ లెవెల్ క్రీడలలో విస్డం హైస్కూల్ రాయికల్ విద్యార్థులు ఉమెన్ కబడ్డీ లో ప్రథమ బహుమతి , అండర్ 18 వాలీబాల్ లో ప్రథమ బహుమతి, మెన్ ఓపెన్ కబడ్డీ లో ద్వితీయ బహుమతి, ట్రయతలాన్ లో అండర్ 14 గర్ల్స్ విభాగం లో దొంగ రేష్మ, చిదుమల్ల శాన్విక ప్రథమ, ద్వితీయ బహుమతులు, బాలుర విభాగం లో వట్టిమల్ల విశాల్ ద్వితీయ బహుమతి, 200 మీ పరుగులో మరియు డిస్కస్ త్రో జూనియర్ గర్ల్స్ లో పాలడుగు శ్రేష్ఠ ద్వితీయ బహుమతులు, జూనియర్ షాట్ పుట్ మరియు డిస్కస్ లో ప్రథమ ద్వితీయ స్థానాలు, 800 మీ పరుగు జూనియర్ బాలుర విభాగంలో ద్వితీయ బహుమతి, సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విజేతలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో క్రీడాకారులకు మున్సిపల్ ఛైర్మెన్ మోర హన్మండ్లు, వైస్ చైర్పర్సన్ గండ్ర రమాదేవి, వార్డ్ కౌన్సిలర్ మ్యాకల రమేష్ అనురాధ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ బహుమతులు ప్రధానం చేసారు. జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులను విస్డం స్కూల్ ప్రిన్సిపల్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, పిఈటీ లు రవిష్ రెడ్డి, పాల్త్యా జగన్ అభినందించారు.




## హయత్ నగర్ డిపో రోడ్ ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను స్వచ్ఛందంగా పూడ్చిన మద్ది ప్రభాకర్‌రెడ్డి - సామ పవన్‌రెడ్డి

### యువకులను అభినందించిన శ్రీనివాస కాలనీ, రాఘవేంద్ర కాలనీ కమిటీ సభ్యులు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ఆర్టీసీ డిపో రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత మూడు నెలల నుంచి ఇది గమనించిన శ్రీ బాలాజీ బైక్ జోన్ యజమాని సామ పవన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మద్ది ప్రభాకర్ రెడ్డి చొరవతో తన షాప్ లో పనిచేసే శివాజీ, పంజాల చరణ్ యువకులతో కలిసి శ్రమదానం చేశారు. రోడ్డుపై ఉన్న గుంతలను మట్టి రాళ్లతో పూడ్చివేశారు. సామ పవన్ రెడ్డి , మద్ది ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డిపో రోడ్డు కావడంతో నిత్యం అనేక బస్సులు, కోర్టుకు వచ్చే వాహనాలు, స్కూల్ వ్యాన్ లు, ద్విచక్ర వాహనాలు అధికంగా తిరుగుతాయని, గుంతలు ఏర్పడి మూడు నెలలు కావస్తున్న ఎవరు పట్టించుకోకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ఎన్నో సందర్భాల్లో ప్రతిరోజు ప్రమాదాలకు గురయ్యారని దీంతో శ్రమదానం చేసి సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస కాలనీ కమిటీ పెద్దలు, రాఘవేంద్ర కాలనీ పెద్దలు, మద్ది ప్రభాకర్ రెడ్డి సామ పవన్ రెడ్డిని యువకులను అభినందించారు.

# ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డికి వినతిపపత్రాన్ని అందజేసిన పిడిఎస్‌యూ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 12.... యూనివర్సిటీ స్టూడెంట్స్ ఎజెండా అమలు చేయాలని,ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని , విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలనీ ,ఈ అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ జార్జి రెడ్డి పిడిఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సీఎం ప్రధాన సలహాదారుడు వేం.నరేందర్ రెడ్డి కి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లోని ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలనీ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లోని ప్రభుత్వ యూనివర్సిటీ విద్యార్థులు పేద,గ్రామీణ ప్రాంతాల వారున్నారని వారి అభ్యున్నతి కోసం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని అన్నారు. యూనివర్సిటీలలో విద్యార్థుల సంక్షేమం కోసం జార్జి రెడ్డి పి.డి. ఎస్.యూ స్టూడెంట్ ఎజెండా ను రూపోందిదించిందనీ అన్నారు. వాటిలో ప్రధాన అంశాలలో యూనివర్సిటీ,ఓయూ విద్యార్థుల మెస్ డిపాజిట్ల పద్ధతి రద్దు చేయాలని, ఉచిత మెస్ వసతి కల్పించాలనీ,యూనివర్సిటీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ ఫెలోషిప్ పథకం ప్రారంభించాలనీ,యూనివర్సిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ పెంచాలనీ,యూనివర్సిటీ విద్యార్థులకు ఆరోగ్య భీమా కల్పించాలనీ,యూనివర్సిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలనీ, వర్సిటీల్లో మౌలిక వసతులు మెరుగు పరచాలి.టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి. యూనివర్సిటీలలో పెంచిన కోర్సుల ఫీజులు తగ్గించాలనీ అన్నారు. మరోవైపు తెలంగాణ విద్యారంగం లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్, రియాంబర్స్ మెంట్ విడుదల పూర్తిగా విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యహ్నన బోజన పథకం అమలు చేయాలనీ డిగ్రీ,పీజీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల ను రేగ్యులరైజ్ చేయాలనీ అన్నారు.వసతి గృహాలు సమస్యలు పరిష్కరించాలనీ, విద్యార్థులకు పౌష్టికాహారం అందేలాగా చర్యలు చేపట్టాలనీ విజ్ఞప్తి చేశారు. గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలనీ, గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న



కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలనీ,కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ చేయాలి. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి కోరారు. రాష్ట్రంలో గురుకులాలు, వసతి గృహాలలో ఫుడ్ పాయిజన్ చర్యలు నిత్యం జరుగుతున్నాయని ఆ చర్యల నివారణా పై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలనీ అన్నారు.ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు జార్జి రెడ్డి పి. డి.ఎస్.యూ దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తుందని , ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునీచ్చారు.ఈ కార్యక్రమంలో మందా సురేష్, (రాష్ట్ర సహాయ కార్యదర్శి),కోటేశ్వర రావు (రాష్ట్ర కోశాధికారి ),ఎస్.అంజి . (గ్రేటర్ హైద్రాబాద్ ప్రధాన కార్యదర్శి ),శివ (గ్రేటర్ హైద్రాబాద్ వైస్ ప్రెసిడెంట్) , ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు క్రాంతి, సంతోష్, పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జార్జి రెడ్డి పిడిఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఎస్.నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి ఎన్. సుమంత్, స్టేట్ గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# అదానీ గంగవరం పోర్టు మేనేజ్మెంట్ మోసంచేస్తున్నారు

**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు కి వివరించిన కార్మికుల**

విశాఖపట్నం వార్త మిర్రర్ : గంగవరం అదాని పోర్ట్ కార్మికులు యొక్క బాధల్ని తెలియ పరుచుకున్నారు.27 లక్షలతో అగ్రిమెంట్ అమలుపరిచే వరకు మా కార్మికులకు జీతం కొనసాగించాలి లేకపోతే త్వరలోనే గేట్ బంద్ చేయిస్తా,అదానీ గంగవరం పోర్టు మేనేజ్మెంట్.. మా యొక్క కార్మికుల్ని దారుణంగా మోసం చేస్తున్నారు 60 రోజులు అగ్రిమెంట్ చేసి అగ్రిమెంట్లో పొందుపరిచిన అంశాలు తుంగలో తొక్కుతూ కాలయాపన చేస్తున్నారు. అగ్రిమెంట్ చేసుకునేటప్పుడు ఏ ఒక్క రాజకీయ పార్టీని ఎన్విరాన్మెంట్ చేయకుండా విశాఖ జిల్లా అధికార యంత్రాంగం దగ్గరుండి అదానీ గంగవరం పోర్టు మేనేజ్మెంట్ ద్వారా కార్మికుల తరపున కమిటీ సభ్యులతో అగ్రిమెంట్ చేయించారు....అగ్రిమెంట్లో పొందుపరిచిన 27 లక్షలతో అగ్రిమెంట్ జరిగినది.....ఎటువంటి ఇన్కమ్ టాక్స్ 27 లక్షలకు సంబంధం లేకుండా అగ్రిమెంట్లో స్పష్టంగా రాసి ఇచ్చినారు.....నేడు టాక్స్ తో ముడి పెడుతూ ముప్పుతెప్పులు పడుతున్నారు. కార్మికులకు ఇప్పటివరకు కార్మికుల యొక్క అకౌంట్లో వేసిన డబ్బులు 24 లక్షల 80 వేలు 90000 వేసినారు ఇంకా బ్యాలెన్స్ రెండు లక్షల పదివేలు 2,20,000 కార్మికులకు రావలసినది. గ్రాడ్యుయేషన్ డబ్బులు సెటిల్మెంట్ చేయకుండా కాలియా పని చేస్తున్నారు. పిఎఫ్ డబ్బులని సెటిల్మెంట్ చేయకుండా సెటిల్మెంట్ చేసేసామని చెప్పడం దుర్మార్గం. తొలగించిన ముగ్గురిని వారి యొక్క కుటుంబం ఆమోదించే విధంగా నష్టపరిహారం ఇస్తామని స్పష్టంగా మాట చెప్పి ఉన్నారు మరణించిన కుటుంబాలకు వారి యొక్క కుటుంబం ఆమోదించే విధంగా నష్టపరిహారం చెల్లిస్తానన్నారు కానీ నేడు కాలయాపన చేస్తూ ఒక్కొక్కరికి ముష్టి ఐదు లక్షల చొప్పున ఇస్తామని మాయ మాటలు చెబుతున్నారు...పదహారేళ్ళ ఉద్యోగం సర్వీస్ లెటర్ ఇస్తామని చెప్పి టిష్యూ పేపర్ లాంటిది మా ముఖాన్ని కొట్టడానికి చూస్తున్నారు. ఎన్నో అనర్థాలు కారణమైన ఆనాటి పరిణామాలు అన్నిటిని కూడా వివిధ సెక్షన్ లో కేసులు నమోదు చేసి ఆ కేసులు ద్వారా మా పైన కక్ష సాధింపులకు చర్యలకు దిగుతున్నారు.ఎక్కడికి వెళ్దాం అన్నా ఉద్యోగం కేసులు ఉన్నాయని ఎటువంటి చిన్నపాటి పని కూడా చుట్టుపక్కల ఇండస్ట్రీలు వారు ఇవ్వట్లేదు స్పష్టంగా వారు మా కార్మికులు ఎవరైనా ఎటువంటి చిన్నపాటి పనికి వెళ్లిన



మీరు కేసులో తొలగించుకొని మళ్ళీ రండి అని మొహమాటంగా ముఖం మీద చెప్పేస్తున్నారు. ఇటు ఉద్యోగం ఉపాధి లేక సముద్రం దగ్గర లేక జెట్టి నిర్మాణం లేక రకరకాలు ఇబ్బందులు పడుతున్నాము.....మాకు జరుగుతున్న అన్ని విషయాల్ని పరిగణలో తీసుకొని ప్రభుత్వం పెద్దలతో మాట్లాడి న్యాయబద్ధంగా రావలసిన హక్కులను కూడా త్వరగా తిను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశాము.....రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాట్లాడుతూ.అతి తొందరలోనే మీ సమస్య పరిష్కారానికి ఒక మార్గం చూపిస్తానని మేనేజ్మెంట్ ని పిలిపించి అన్ని విషయాలు మాట్లాడతానని దగ్గరుండి సమస్య పరిష్కరిస్తానని కార్మికులకి భరోసా కల్పించారు....ఈ యొక్క కార్యక్రమంలో అదానీ గంగవరం పోర్టు ఎంప్లాయిస్ కమిటీ సభ్యులు గంటిపిల్లి అమ్మోరు(సలీమ్, మాదా అప్పారావు , నొల్లి తాతారావు, కదిరి సత్తయ్య, కదిరి సత్యానందం, నొల్లి స్వామి, కొవిరి అప్పలరాజు , కదిరి సత్యారావు, వాసుపల్లి ఎల్లయ్య, కదిరి భూలోకరావు, గంటిపిల్లి లక్ష్మయ్య, కదిరి పోలరాజు(64వ వార్డు టిడిపి సెక్రెటరీ మరియు అధిక సంఖ్యలో అదానీ గంగవరం పోర్టు కార్మికుల సమావేశం పాల్గొన్నారు

# కార్పోరేటర్ అనుచిత వ్యాఖ్యలపై రోడ్డెక్కిన వార్డు సచివాలయ ఉద్యోగులు

**ఒక రోజంతా మాతో తిరిగితే ఏం చేస్తున్నామో తెలుస్తుందని ఆగ్రహం**

**అభినందించకపోయినా పర్లేదు..కించపరిచే వ్యాఖ్యలు చేయొద్దని హితవు**

**జీవిఎంసీ గాంధీ విగ్రహం ఎదుట మొబైల్ టార్చ్ నిరసన తెలిపిన ఉద్యోగులు**

విశాఖపట్నం వార్త మిర్రర్ : విశాఖలో జివిఎంసీ కార్పోరేటర్ కాకి గోవింద రెడ్డి జివిఎం కౌన్సిల్ సమావేశంలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై సచివాలయ ఉద్యోగులు గురువారం సాయంత్రం జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. సచివాలయ ఉద్యోగులకు ఏం పనిలేదని ఖాళీ ఉన్నారని చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఉద్యోగులు రోడ్డెక్కారు. ఉద్యోగులకు వెంటనే క్షమాపణ చెప్పాలన్న ఉద్యోగులు.. ఒక రోజంతా సచివాలయ ఉద్యోగులతో విధి నిర్వహణలో పాల్గొంటే ఉద్యోలు ఏం చేస్తున్నారో తెలుస్తుందని హితవు పలికారు. ఏ ప్రభుత్వశాఖలో లేనివిధంగా ఒక ఉద్యోగంతో అన్ని ప్రభుత్వశాఖల విధులు చేస్తున్నది సచివాలయ ఉద్యోగులు మాత్రమేనని హితవు పలికారు. చేస్తున్నది ఒక శాఖ ఉద్యోగమే అయినా.. అన్ని ప్రభుత్వ శాఖల విధులు చేస్తున్నది ఒక్క సచివాలయ ఉద్యోగులు మాత్రమే నన్నారు. ఇదే సచివాలయ ఉద్యోగులు కోవిడ్ లో ప్రాణాలకు తెగించి పనిచేసినపుడు తాము ఏం చేశామో వీళ్లకి కనిపించలేదాని ప్రశ్నించారు. ఈరోజు ఇంటి పన్నులు, నీటి పన్నులు కార్పోరేషన్ కి రాష్ట్ర వ్యాప్తంగా కోట్లలో పెరుగుతున్నాయంటే అది ఒక్క సచివాలయ ఉద్యోగులు పనిచేస్తేనే జరుగుతుందన్నారు. ప్రభుత్వం తమకు అప్పగించే పనులు విధి నిర్వహణలో కాకుండా సాయంత్రం ఐదు దాటిన తరువాత అప్పగించినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుతో సేవలు చేస్తున్నామన్నారు. వాలంటీర్లు చేసే క్లస్టర్ మేపింగ్ పనులు, డోర్ టూ డోర్ సర్వేలు కూడా చేస్తున్నామన్నారు. ఎంతో ఉన్నత విద్యలు చదువుకొని కేవలం ప్రభుత్వ ఉద్యోగమనే కారణంతోనే చిన్న ఉద్యోగమైనా సేవలు చేస్తున్నామన్నారు. తాము కేవలం నెలకి రూ.30వేలు మాత్రమే తీసుకుంటున్నామని అన్నారు. ఇతర



ప్రభుత్వశాఖలకు ఉద్యోగుల మాదిరిగా రెండవ శనివారాలు, ఆదివారాల్లోనూ తాములు సెలవులు తీసుకోకుండా ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నామన్నారు. అలాంటి తమపై జీవిఎంసీ కార్పోరేట్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండి పడ్డారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు రాకముందు సేవలకి, తాము వచ్చిన తరువాత అందుతున్న సేవలు ఏంటో ఒక్కసారి తెలుసుకోవాలన్నారు. తాము చేస్తున్న పనులను ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గుర్తించిన విషయాన్ని కార్పోరేటర్లు తెలుసుకోవాలన్నారు. వాస్తవానికి ప్రభుత్వం తమకు ఇవ్వాల్సిన పదోన్నతులు, సర్వీసు నిబంధనలు ఇవ్వకపోయినా.. ప్రభుత్వ సేవకులుగా ప్రజలకు అన్ని రకాలుగా ఉపయోగపడుతున్నామన్నారు. ఇతర ప్రభుత్వశాఖల ఉద్యోగుల మాదిరిగా తమకు కూడా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకే పనులు అప్పగించాలని, సర్వీసు నిబంధనలు, ప్రమోషన్ ఛానల్, పీఆర్సీ ప్రయోజనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున సచివాలయ ఉద్యోగులు పాల్గొని తమ ఆందోళనను, ఆవేదనను తెలియజేశారు. శాంతియుతంగా మొబైల్ లైట్ నిరసన తెలియజేశారు.



# చౌటుప్పల్ మార్కెట్ కమిటీ మాదిగ సామాజికవర్గానికి కేటాయించాలి

**ఎమ్మార్పీఎస్ యాదాద్రి**

**భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి**

**బోయ లింగస్వామి మాదిగ**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 12 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడుస్తున్న కాని చౌటుప్పల్ మార్కెట్ కమిటీ ఎస్సీ రిజర్వేషన్ అయినందునే ఇప్పటివరకు నియమించడం లేదని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ. చౌటుప్పల్ స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు. చౌటుప్పల్ మార్కెట్ కమిటీని ఈ ప్రాంతంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నాము.ఉమ్మడి నల్గొండ జిల్లాలో 75% మార్కెట్ కమిటీలు అన్నిటిని ప్రకటించడం జరిగింది.కేవలం చౌటుప్పల్ మార్కెట్ కమిటీ ఎస్సీ రిజర్వేషన్ అయినందుకే ప్రకటించడం లేదా అని ప్రశ్నించడం జరిగింది. గత ప్రభుత్వంలో కూడా ఇలాగే కాలయాపన చేసి మా దళిత జాతికి తీరని అన్యాయం చేశారని వాపోయారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యేకు దళితులు అంటే గౌరవం ఉంటే మార్కెట్ కమిటీని ఈ ప్రాంతంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి మార్కెట్ కమిటీ కేటాయించాలని కోరారు. అలాగే జిల్లా మంత్రులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి దీనిపైన ఆలోచన చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పక్షాన కోరుతున్నాము..

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు బానోత్ నీలయ్య



మందమర్రి డిసెంబర్ 12 : వార్త మిర్రర్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు, పట్టణాలు, అన్ని రంగాల సమగ్రాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భానోత్ నీలయ్య స్పష్టం చేశారు. మండలంలోని పులిమడుగు గ్రామంలో ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే చెన్నూర్ నియోజకవర్గంలో, మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మండల పరిధిలోని పులిమడుగు, అందుగులపేట మందమర్రి (వి) గ్రామాలలో ఉన్న రాళ్లవాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు పులిమడుగు గ్రామంలోని వాగుకై వంతెన నిర్మాణానికి మూడు కోట్ల 50 లక్షలు నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. మంతన లేకపోవడం వల్ల మూడు గ్రామాల్లోని రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు పడేవారని వర్షం కురిసి వాగులు పొంగితే వారి బాధలు వర్ణనాతీతం అని రైతులు ఇబ్బందులు తీర్చేందుకే వంతెనల నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే పెద్ద పీట వేస్తున్నాడని దీనిలో భాగంగా గ్రామాల్లో సిసి రోడ్లు, మురుకలువలు మురుగు కాలువలు నిర్మాణంతోపాటు పాఠశాలల ప్రహరీ నిర్మాణం అదనపు తరగతి గదులు విద్యార్థుల సౌకర్యాలు కల్పనలో కృషి చేస్తున్నాడు అన్నారు. రానున్న రోజుల్లో చెన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంతో పాటు అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎమ్మెల్యే వివేక్ కృషి చేస్తున్నాడని స్పష్టం చేశారు.



# మృతుని కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ నగేష్ ఆర్థిక చేయూత

తేదీ: 12/12/2024 గురువారం ఆత్మకూరు ఎం: మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురారిశెట్టి ప్రభాకర్ (ప్రభు సేటు) అనారోగ్యంతో మరణించడం జరిగింది... వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగానీ మల్లేష్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మురారిశెట్టి మల్లేశం నాయకులు జన్నాయికోడె రాములు,ఎద్దు వెంకన్న,పైల్ల దామోదర్ రెడ్డి, చేపూరి వేణు,కోరే మల్లేష్,దిగోజు శ్రీను, రాగటీ సత్యనారాయణ,ఎలినినేటి మురళీ,రాచమల్ల జగన్,రాచమల్ల క్రిష్ణ,తొండల అనిల్,లోడి మహేష్, గూడపూరి స్వామి,నాతి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి జలాల రాక కొరకై మరమ్మతులు

బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చొరవతో గోదావరి జలాలు మూటకొండూర్ మండలంలో నిండి చాడ ,కొండాపురం మీదుగా అతి త్వరలో మండల కేంద్రంలోని వీర్ల చెరువులోకి రావడం జరుగుతుంది గోదావరి జలాలు సులువుగా వీర్ల చెరువులోకి రావడానికి రాయిపల్లి దగ్గర ఉన్న మోరీలను( తలుపులను) చెట్లను జేసీబీ సాయంతో మరమత్తూ చేయడం జరిగింది . మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ ZPTC కొడిత్యాల నరేందర్ గుప్తా తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ నాయకులు ముద్దసాని సిద్ధులు, కట్టేకొల హన్మంతు,బత్తిని ఉప్పలయ్య,తండ శ్రీశైలం,మామిడి మోహన్ రెడ్డి,ఎద్దు వెంకన్న, ఎలగంధుల శ్రీను తదితరులు పాల్గొన్నారు




# లాలాగూడ ఎస్సై నాగరాజుకు ఘనంగా వీడ్కోలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్, డిసెంబర్ 12.... లాలాగూడ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించిన ఎస్ఐ నాగరాజు కు సహచర పోలీస్ అధికారులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగరాజు నారాయణగూడ పోలీస్ స్టేషన్ కి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా లాలాగూడ ఇన్స్ పెక్టర్ రఘుబాబు, ఎస్సై కిషోర్ కుమార్, ఎస్సై అమర్ సింగ్, ఎస్సై గంగాధర్, ఎస్సై నాగరాణి తదితర సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

# గోనకోల్ ప్రాథమిక పాఠశాలలో



# గురువు విద్యార్థులు

## ఉపాధ్యాయుని సమర్థిస్తున్న మండల విద్యాధికారి.. విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు బయటకు వెళ్లారని తెలిపిన విద్యార్థులు

**ప్రాథమిక విద్యను అందించడంలో అలసత్వం నిరంకుశత్వం**

**విద్యాధికారుల ఆశీస్సులు, ఆశీర్వాదాలు ఉపాధ్యాయుల విధులు**

**డిండి మండలంలో మూసివేసిన నాలుగు ప్రాథమిక పాఠశాలలు**

**మూసివేసిన పాఠశాల నుండే జీతభత్యాలు తీసుకుంటున్న పంతులు**

**అసమర్థ ఉపాధ్యాయులకు పూర్తి సహాయ సహకారాలు**

**అక్రమ డిప్యూటేషన్లు అడ్డుకునే అధికారి ఎవరు?**

**అక్రమ డిప్యూటేషన్లను పెంచి పోషించే వారిని నిలువరించేవారు ఎక్కడ?**



**డిండి డిసెంబర్ 12 వార్త మిర్రర్**

దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం లో ఉపాధ్యాయుల పోకడ మరింత దిగజారిపోతుంది. ప్రభుత్వం నుండి ప్రభుత్వం తరఫున చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు పాఠశాల దూరభారాలను లెక్కిస్తూ మండల అధికారుల, జిల్లా స్థాయి విద్యాధికారితో అక్కై విద్యా వ్యవస్థను పూర్తిగా నిలువరించాలన్న సదుద్దేశంతో ఉపాధ్యాయులు పనిచేస్తున్న తీరు వాళ్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పనితీరు పట్ల ప్రశ్నించే గొంతుకన నొక్కి పట్టేయడంలో రాజకీయ నాయకుల చేతులలో వారి కబంద హస్తలలో ప్రశ్నించే గొంతుకను కూడా నొక్కేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమే అని చెప్పాలి. దానికి తోడు గ్రామాలలో నిరుపేద కుటుంబాలలో ప్రాథమిక విద్యా స్థాయిని పేద విద్యార్థులకు అందించడం లో ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో పాటు విద్యార్థులకు అందించాల్సిన ప్రాథమిక విద్యను కూడా అందించడంలో అలసత్వం నిరంకుశత్వం.

### గోనకోల్ పాఠశాలలో బిక్కు బిక్కుమంటూ విద్యార్థులు

డిండి మండలం గోనకోల్ గ్రామంలో గురువారం నాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఒక్కరే తప్ప పాఠశాలలో పనిచేసే సిబ్బంది పాఠశాలలు నిధులు నిర్వహించే ఉపాధ్యాయుడు లేని గోనకోల్ ప్రాథమిక పాఠశాలలో బిక్కుబిక్కుమంటు పాఠశాలలోనే విద్యార్థులు..ఇదే విషయమై విద్యార్థులను కోరగా ప్రాథమిక పాఠశాలలో రెగ్యులర్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయులు సెలవులో ఉన్నారని వేరొక ఉపాధ్యాయుడు వచ్చారని వారు బయటకు వెళ్లారని స్వయంగా విద్యార్థులే తెలపడం గమనార్హం.ఇదే విషయమై డిండి మండలం విద్యాధికారిని వివరణ కోరగా గోనకోల్ పాఠశాలలో రెగ్యులర్ గా విధులు నిర్వర్తిస్తున్న యాదయ్య,సుజాత అనే ఉపాధ్యాయులు గురువారం నాడు మండల విద్యాధికారికి సెలవు కావాల్సిందిగా కోరారని వారి స్థానంలో మండల విద్యాధికారి కృష్ణయ్య అనే ఉపాధ్యాయులు గోనకోల్ పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపించారని స్వయంగా మండల విద్యాధికారి తెలపడం జరిగింది.

పాఠశాలకు వచ్చిన కృష్ణయ్య పాఠశాలలో విధులు నిర్వర్తించకుండా పాఠశాలలోని విద్యార్థులను వదిలేసి బయటకు వెళ్లడం జరిగిందని స్వయాన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తెలపడం గమనార్హం. కానీ మండల విద్యాధికారి వివరణ కోరిన 45 నిమిషాల తర్వాత ఫోన్ ద్వారా స్పందిస్తూ పాఠశాలలో విధులు నిర్వర్తించాల్సిన కృష్ణయ్య ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం కింద పాఠశాలలో రైస్ లేవని రైస్ తేవడానికి బయటకు వెళ్లారని ఆ ఉపాధ్యాయుని సమర్థించే విధంగా ఆయన సమన్వయ పరిచే విధంగా మాట్లాడుతూ అవసరమైతే మీరు ఇప్పుడు వెళ్లి చూడండి పాఠశాలకు ఆ ఉపాధ్యాయులు పాఠశాలలో ఉన్నారని ఉపాధ్యాయునికి మద్దతుగా మాట్లాడడం కూడా మండల విద్యాధికారికే చెల్లింది.

### పాఠశాలలను మూసివేసిన ఘనత ఉపాధ్యాయులదే

డిండి మండల కేంద్రంలో ఇప్పటికే దాదాపుగా ఉపాధ్యాయుల అలసత్వం ఉపాధ్యాయుల నిరంకుశ స్వభావంతో గ్రామాలలో ప్రాథమిక విద్యను దూరం చేయాలన్న గట్టి సంకల్పంతో మూకుమ్మడిగా పూనుకొని డిండి మండలంలో విజయవంతంగా నాలుగు గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలను మూసివేసిన గొప్ప ఘనత ఆ ఉపాధ్యాయులకే చెల్లింది. హాస్యాస్పద విషయమేమిటంటే పాఠశాలకు వచ్చే విద్యార్థులను పట్టించుకోకుండా వారి తల్లిదండ్రులలో సరైన అవగాహన కల్పించకుండా వారు ప్రైవేటు పాఠశాలను ఆశ్రయించేటట్లు వీరు తీసుకున్న జాగ్రత్తలు మరొకరు తీసుకొని విధంగా చేసిన ఘనత కూడా ఉపాధ్యాయులకే దక్కింది అనుకోవాలి మరి. డిండి మండల కేంద్రంలో మరింత ముందడుగు దిశగా గ్రామాలలో ప్రాథమిక విద్యను అందించాలని సదుద్దేశంతో ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వం అమ్మ ఒడి పాఠశాలను మరి ప్రాథమిక విద్య ప్రతి పౌరుని లక్ష్యం అనే దిశగా ప్రభుత్వం పని చేస్తున్నప్పటికీ వాటికి భిన్నంగా రాజకీయ నాయకుల పలుకుబడితో విద్యాధికారుల ఆశీస్సులతో,వారిచలవతో కేవలం దూరభారాన్ని తగ్గించుకోవడానికి చిన్నచిన్న కారణాలతో పాఠశాలలను మూసివేసిన ఘనత కూడా వారికి చెల్లింది.

### అక్రమ డిప్టేషన్లతో మూతపడిన స్కూల్ నుండే జీతం

గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో పట్ల అవగాహన కల్పించడంలో జిల్లా మండల గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు కల్పితంగా ఓడరాని చెప్పాలి మరి. అంతేకాకుండా ప్రస్తుతం అక్రమ డిప్యూటేషన్లతో ఏవైతే పాఠశాలలలో విద్యార్థులు లేక మూసివేసిన పాఠశాలలో పనిచేయాల్సిన ఉపాధ్యాయులు మరొక పాఠశాలలో మండల విద్యాధికారి అక్రమ డిప్యూటేషన్లతో జిల్లా అధికారి సహకారంతో వారికి అందాల్సిన ముడుపులను అందిస్తూ అక్రమ




డిప్యూటేషన్ల పేరుతో ఉద్యోగం ఒకచోట జీతం మరొకచోట తీసుకుంటున్న చదువు వచ్చిన చదువు చెప్పలేని అసమర్థత ఉపాధ్యాయులు. ఆచార్య కరమైన విషయం ఏమిటంటే ఏవైతే విద్యార్థులు లేక మూతపడిన పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు వేరొక పాఠశాలలో పనిచేస్తూ ప్రభుత్వ లెక్కల ప్రకారం మూతపడిన పాఠశాల ద్వారా జీతం తీసుకున్నప్పటికీ ప్రభుత్వ లెక్కలలో ఆ పాఠశాల మూతపడకుండానే ఆ పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులకు జీతభత్యాలను చెల్లిస్తుంది మరి. ముఖ్యమైన విషయం ఏమిటంటే విధులు నిర్వహించే చోట వారికి ప్రత్యేకమైన రిజిస్టరు పాఠశాల మూతపడిన చోట విధులు నిర్వర్తిస్తున్నట్టు జీతం తీసుకోవడం కూడా వారికి చెల్లిందని చెప్పాలి. ఇదంతా మండల జిల్లా విద్యాధికారుల సహాయ సహకారాలతో పాటు వారి చల్లని ఆశీస్సులతో మండలంలో నాలుగు మూతపడిన స్కూలు 16 అక్రమ డిప్రెషన్ల ఉపాధ్యాయులు అన్నట్లుగా ఉంది మరి. ఇది ఇలానే పోతూ ఉంటే మరికొన్ని రోజులలో రాబోవు విద్యా సంవత్సరం వరకు మరికొన్ని పాఠశాలలు మూసివేసే దిశగా అలసత్వం నీరసత్వం దిశగా పనిచేయబోతున్న ఉపాధ్యాయులు వారికి మరింత చేరువగా సహాయ సహకారాలు అందించే ఉన్నతాధికారులు. గురుకులాలలో ఎప్పటికప్పుడు ఉన్నత విద్యను అందిస్తూ విద్యార్థుల్లోని అద్భుతమైన



ప్రదర్శన ఎప్పటికప్పుడు బయటకు వస్తున్న గ్రామ స్థాయిలో గ్రామాలలో మండల స్థాయిలో చదువుకునే విద్యార్థులు వారికుండా నైపుణ్యం చదువులతో పాటు క్రీడలలో రాణించే తత్వం ఉన్న ఎందుకు రాణించలేకపోతున్నారు వాటితోపాటు చదువులో కూడా ఎందుకు వెనుకంజ వేస్తున్నారో తల్లిదండ్రులు కూడా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి...




## శంకర్‌పల్లి నుంచి శబరిమలకు 3 ప్రత్యేక రైళ్లు

శంకర్‌పల్లి డిసెంబర్ 12(వార్త మిర్రర్) : అయ్యప్ప భక్తుల కోసం జనవరి ఫిబ్రవరిలో శబరిమలకు శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ నుంచి మూడు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. 2025 జనవరి 7, 14, 21, 28 తేదీలలో హైదరాబాద్ – కొట్టాయం (07065), (07135), (07163) 8, 15, 22, 29 తేదీల్లో కొట్టాయం – సికింద్రాబాద్ (07066), (07136), (07164) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. హైదరాబాద్, బేగంపేట్, లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూర్, సేడం, యాదగిర్, కృష్ణ, రాయచూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, గుత్తి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, కాట్పాడి, జొలార్ పెట్టై, సేలం, ఎరోడ్, తిరుపూర్, కోయంబత్తూర్, పాలక్కాడ్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం స్టేషన్ లలో ఆగుతాయని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.



## శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ ఆత్మలింగంను సన్మానించిన మరకత శివాలయ ఆల్ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్‌రాజు

శంకర్‌పల్లి డిసెంబర్ 12:(వార్త మిర్రర్) : శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం ను గురువారం శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి ఆయనను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా దయాకర్ రాజు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి కొరకు ఆత్మలింగం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. సమాజ శ్రేయస్సు కొరకు మాజీ సర్పంచ్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని దయాకర్ రాజు స్వామి శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివుడిని కోరుకున్నారు. ఆత్మలింగం అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని చైర్మన్ పిలుపునిచ్చారు. పలువురు దాతలు కూడా ముందుకు వచ్చి ఆలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని మాజీ సర్పంచ్ కోరారు. అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి, తీర్థ ప్రసాదాలను చైర్మన్.. మాజీ సర్పంచ్ కు అందజేశారు.



## గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వహణపై అఖిలపక్ష సమావేశం

మిర్యాలగూడ డిసెంబర్ 12:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలో గ్రామపంచాయతీల ఎన్నికలు – 2025 నిర్వహణకు ఏర్పాటు చేసిన ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 13న తెలియ జేయాలని స్థానిక ఇన్చార్జి ఎంపీడిఓ ఎం. రమేష్ కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అఖిల పక్షం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో జేత్యతండాలో ప్రభుత్వ భవనం లేనందున ఆదర్శనగర్ కు పోలింగ్ కేంద్రాన్ని మార్చామని ఆయన తెలిపారు. సమావేశంలో కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్ రావు, ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పొత్తుగంటి కాశి, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం. సైదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాజీ రవీంద్రకుమార్





దేవరకొండ డిసెంబర్ 12 వార్త మిర్రర్ : ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిల రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు అభినందనీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు సత్యనారాయణ,నీల పాండరయ్య,గాజుల రాజేష్, చిదేళ్ల వెంకటేశ్వర్లు,లక్కమరపు మల్లయ్య, తిప్పర్తి రుక్కమ్మ రెడ్డి,నీల బుచ్చయ్య,బొడ్డుపల్లి కృష్ణ,ఆఫ్రోజ్,బాబా తదితరులు ఉన్నారు.



## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన పిఎసిఎస్ డైరెక్టర్: కాడిగారి రాజశేఖర్‌రెడ్డి

శంకర్పల్లి డిసెంబర్ 12:(వార్త మిర్రర్): శంకర్పల్లి మండలం లక్ష్మారెడ్డి గూడ గ్రామంలో శ్రీ హనుమాన్ మందిర్ నిర్మాణానికి తన వంతుగా లక్ష ఐదువేల రూపాయలు(1,05,000) గ్రామ పెద్దలకు అందజేయడం జరిగింది. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తోడుపడగలరణి రాజశేఖర్ రెడ్డి కోరారు.

# సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో బియ్యం పంపిణీ





దేవరకొండ డిసెంబర్ 12 వార్త మిర్రర్ : ప్రతి ఒక్కరూ సమాజంలోని వృద్ధులకు ఆసరాగా ఉండాలని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. అచ్చంపేట మండల కేంద్రంలోని గురువారం నాడు స్థానిక బస్టాండ్ దగ్గర లోని ఎస్ ఏ వి గుప్త వృద్ధ ఆశ్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాజం పట్ల అంకితంభాలతో ఉండాలని వారన్నారు ప్రస్తుత వ్యవస్థలో వృద్ధాశ్రమాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవన శైలి గాని వారు అన్నారు. ప్రపంచం ఆధునీకరణ వైపు పురోగామి స్తున్నప్పుడు వృద్ధులను విస్మరించి తమలపాము రక్షించుకోవడానికి వారిని వృద్ధాశ్రమంలో వదిలేసే వారి సంఖ్య రోజుకి పెరుగుతుందని వారు తెలిపారు. ఇలాంటి నిర్లక్ష్య వైఖరి పట్ల ప్రతి ఒక్కరు జీవనశైలి మారాలని ఇలాంటి పెద్ద ఆశ్రమాలు కనిపించకుండా చేయడమే ప్రతి ఒక్కరు లక్ష్యంగా పెట్టుకొని ముందుకెళ్లాలని వారు తెలిపారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలతో సమర్ధ వంతంగా ముందుకెళ్తామని రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్ మహమ్మద్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, రాష్ట్ర కోశాధికారి జి. ఆనంద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సుకుమార్, వృద్ధ ఆశ్రమం నిర్వాహకురాలు సంధ్యారాణి వృద్ధ మాతలు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## నీలా రవికుమార్ జన్మదిన వేడుకలు

దేవరకొండ డిసెంబర్ 12 వార్త మిర్రర్ : బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలా రవికుమార్ జన్మదిన వేడుకలను దేవరకొండ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు సత్యనారాయణ, నీల పాండరయ్య,గాజుల రాజేష్, చిదేళ్ల వెంకటేశ్వర్లు,లక్కమరపు మల్లయ్య, తిప్పర్తి రుక్కమ్మ రెడ్డి,నీల బుచ్చయ్య,ముత్యాల రవి,బొడ్డుపల్లి కృష్ణ,ఆఫ్రోజ్,బాబా, గుండాల వెంకట్,తదితరులు ఉన్నారు.



## జాతీయ సేవ రత్న అవార్డు అందుకున్న నూతన గంటి రఘు

దేవరకొండ డిసెంబర్ 12 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం ఇదంపల్లి గ్రామానికి చెందిన నూతన గంటి రఘు గత 15 సంవత్సరాల నుంచి గ్రామంలో పేద ప్రజలకు సేవ చేస్తూ పేద విద్యార్థులకు స్కూళ్లలో అడ్మిషన్లు సీసీ రోడ్ల నిర్మాణం హాస్టల్ వసతి కల్పించుట అనేక రకమైన సేవా కార్యక్రమాలు చేస్తూ బీసీ సంఘం నాయకులుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను చైతన్యం చేస్తూ గ్రామంలో ప్రజా ప్రతినిధిగా సేవ చేసి నందుకు గాను బహుజన సాహిత్య అకాడమీ అంతర్జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా హైదరాబాదులో ఉన్నటువంటి జాతీయ కార్యాలయంలో జాతీయ సేవా రత్న అవార్డును అందుకున్నారు. నా మీద నమ్మకం ఉంచి అవార్డును ఎన్నికచేసిన సెలక్షన్ కమిటీ నెంబర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు బహుజన సాహిత్య అకాడమీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మరింత ఉత్సాహంతో ముందుండి పేద ప్రజలకు సేవ చేయడంలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ముందుంటానని తెలిపారు.

# డంపింగ్ యార్డ్ లోనీ తడి, పొడి వ్యర్థాలను వేరుచేసి, వాటిని ఉపయోగకరంగా మారుస్తున్నాము

### ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి







మిర్యాలగూడ, డిసెంబర్ 12:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ బాధలాపురం లోని డంపింగ్ యార్డును మున్సిపల్ అధికారులతో కలసి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించారు. గతంలో డంపింగ్ యార్డ్ అస్తవ్యస్తంగా ఉండి మున్సిపల్ వాహనాలు వెళ్లేందుకు కూడా వీలు లేకుండా ఉండేది వాటి ద్వారా వచ్చే దుర్వాసన, వాటిని కాల్చడం వలన వచ్చే పొగ మూలాన చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతుండే వారు. గత 8 నెలలుగా ఎమ్మెల్యే పలు మార్లు డంపింగ్ యార్డు సందర్శించి అధికారులకు పలు సూచనలు చేసి డంపింగ్ యార్డులోని పొగను పూర్తిగా నిర్మూలించారు, మున్సిపల్ వాహనాలు వెళ్ళే విధంగా చుట్టూ చెత్తని శుభ్రంగా చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ లోని తడి, పొడి చెత్తలను వేరు చేయిస్తున్నామని ఆయన తెలిపారు. కూరగాయలు పలు తది చెత్తల ద్వారా కంపోస్టు ఎరువులను తయారయ్యే విధంగా చేస్తున్నామని అన్నారు. అలాగే పొడి చెత్తలోని ప్లాస్టిక్ వస్తువులను, కవర్లను వేరు చేయిస్తున్నామని అన్నారు. ఇలా చేయడం ద్వారా చెత్త ఎక్కువగా పేరుకుపోకుండా వాటిని ఉపయోగకరంగా మార్చుకోవచ్చని ఆయన అన్నారు. తడి చెత్తలో కూడా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులు ఉండటం వలన వాటిని వేరు చేయడం చాలా కష్టంగా ఉందని తడి, పొడి చెత్తలు రెండు కలిపి వేయడం వలన వాటిని రీసైకిల్ చేయలేకపోతున్నామన్నారు. ప్రజలు కూడా తమ ఇంట్లోనే తది చెత్తని, పొడి చెత్తని వేరు వేరుగా ఉంచి , చెత్తను వేసేటప్పుడు వేరు వేరుగా ఇవ్వాలని, డంపింగ్ యార్డు సమస్య పూర్తిగా కట్టడి చేయాలన్నా, చెత్తని రీసైకిల్ చేయాలన్నా ప్రజల సహకారం కూడా పూర్తిగా ఉండాలని కోరారు. కేవలం అధికారులు , కార్మికులు మాత్రమే కాదు, ప్రజలు కూడా బాధ్యతగా ఉంటూ సహకరిస్తేనే ఏదైనా సాధ్యం అవుతుందని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ ఎండీ.జాఫర్, కాంగ్రెస్ నాయకులు చల్లా వెంకన్న, అధికారులు, కార్మికులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నేడు అల్లం కిరణ్ వర్ధంతి సభ హాజరవుతున్న అల్లం నారాయణ రాజయ్య

మిర్యాలగూడ, డిసెంబర్12:-( వార్త మిర్రర్) : అల్లం కిరణ్ 17వ వర్ధంతి సభను మిర్యాలగూడలోని లోటస్ హైస్కూల్లో 13వ తేది శుక్రవారం 12 గంటల నుండి సభ నిర్వహిస్తున్నట్లు అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అల్లం కిరణ్ ఆలోచన విధానానికి తగ్గట్టుగానే 2009 నుండి విద్యార్థులకు శాస్త్ర దృక్పథం పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఒక మిత్రుడిగా విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ మరియు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తూ వస్తున్నామని, గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ మరియు భారతదేశంలో పేదరికం గల కారణాలు నిర్మూలన అంశాల పట్ల ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించామని మొత్తం 75 మంది విద్యార్థులకు బెస్ట్ సైన్స్ స్టూడెంట్ గా ఎంపిక చేసి వారికి మెమొంటో మెడల్స్ ప్రముఖుల చేతుల మీదుగా అందివ్వడం జరుగు తుందని, ఈ సంవత్సరం అమెరికాలో అల్లం కిరణ్ పేరు మీదుగా అవార్డ్స్ ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రముఖ నవలా రచయిత అల్లం రాజయ్య ఎనిమిది మంది సైంటిస్టులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని, ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులతోపాటు మేధావులు పత్రికా విలేకరులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

# టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షకు సర్వం సిద్ధం



మిర్యాలగూడ డిసెంబర్ 12:-( వార్తా మిర్రర్ ప్రతినిధి) టీజీపిఎస్సీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రూపు -2 పరీక్షలలో భాగంగా మిర్యాలగూడ పట్టణం, మండలంలోని 28 పరీక్ష కేంద్రాల ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్లు మిర్యాలగూడకు చేరుకున్నాయని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేట్ ఛాంబర్ లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సుమారు 7,911 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని వారికి సరిపోను పత్రాలు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రశ్నా, జవాబు పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్ లో పటిష్ట భద్రత మధ్య నిల్వ చేశామని ఆయన తెలిపారు. డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, ఇన్స్పెక్టర్లు కోట కరుణాకర్, పి. నాగార్జున, పరీక్షల కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటరమణ, సహాయ కో ఆర్డినేటర్ రాజుల సమక్షంలో పోలీస్ కస్టడీలో భద్రపరిచామని తెలిపారు. అదేవిధంగా ఆక్రమణకు గురైన సర్వే నంబర్ 60, 61లో సీలింగ్ భూమి ఉన్నట్టు గుర్తించామని ఆయన వివరించారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వెంకటాచారి, తహసీల్దార్ ఎన్.హరిబాబు, సర్వేయర్ ఎండీ.ఖదీర్, ఆర్ఐలు టీ.రామకృష్ణ, సత్యనారాయణలు సర్వే నిర్వహించారాని ఆయన తెలిపారు. సుమారు 1.30 ఎకరాల భూమి తేలినట్టు ఆయన తెలిపారు.

## మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### సిపిఎం నల్లగొండ పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య



నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : సినీ నటుడు మంచు మోహన్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హైదరాబాదులో మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మంచు మోహన్ బాబు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. సమాజంలో సినీ నటుడిగా పేరు ప్రఖ్యాతలు కలిగిన మోహన్ బాబు తమ కుటుంబంలో చోటు చేసుకున్న పరిణామాలతో సహనం కోల్పోయి మీడియాపై దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. అనుచిత ప్రవర్తనతో ఆదమరిచి మీడియాపై దాడి చేసిన మోహన్ బాబు ను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తగా మీడియా పనిచేస్తుందని మీడియా స్వేచ్ఛను హరించే విధంగా ఎవరు దాడులకు పాల్పడిన కఠినమైన శిక్షలు ఉండాలని ఒక ప్రకటనలో కోరారు.

# శ్రీ అయ్యప్పదీక్ష మాలధారణస్వాముల నిత్య అన్నప్రసాద వితరణ

### అన్నదానం నిర్వకులు తొర్పునురి నరసింహ గౌడ్







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 12 : శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో కార్యక్రమం నిర్వహించిన బొంగు రాజు గౌడ్ ప్రశాంతి దంపతులు కుమారుడు శివాన్ష్ కూతురు సహస్ర అక్షయ అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది. వారికి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు ఆయురు ఆరోగ్యాలు ప్రసాదించాలి అని కురుతూ అయ్యప్పస్వామినీ మనసారాకోరుతున్నాము. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తొర్పునురి నరసింహ గౌడ్,సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,ఐతగొని శ్రీను గౌడ్, సొవ్వాజు మల్లేష్ చారి, కల్లెం నాగరాజు గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, పోల్దాస్ రాజు, మారగొని గణేష్ గౌడ్, చెరకు రాము గౌడ్,పాశం భరత్, పబ్బు శ్రీకాంత్,మలిగె రవి,తోర్పునూరి మల్లేష్ గౌడ్, మేకల అనిల్,దేశగొని రాజు,సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్,జగన్, చెరకు రాకేష్, మలిగె సాయి,మార్గం శేఖర్, మోహన్, కృష్ణ,మాదగోని స్వామి, హర్ష,శేకర్ రెడ్డి, నరేందర్,తదితరులుపాల్గొన్నారు..

# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ నిర్వహణ

### అయ్యప్పమాల విసర్జన చేసిన తర్వాత కూడా ప్రతి మనిషి స్వామి వారి నామం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ ఉండాలి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 12 : అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప పదునెట్టంబడి మహా పడిపూజను దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురు స్వామి - కరుణశ్రీ రెడ్డి కుమార్తెలు సాత్వికరెడ్డి, శ్రీజారెడ్డి నిర్వహించారు. ఈ మహా పడిపూజను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి కరకమలములచేత నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాట్లాడుతూ శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి వారి పదునెట్టాంబడి పూజ నిర్వహిస్తే భక్తులు తెలిసి తెలియక చేసిన తప్పు ఒప్పులను నుండి మానవుడు ఆ స్వామి దయతో విముక్తి పొందుతారు. ఆ తర్వాత దైవ మార్గంలో నడుస్తూ ప్రజల పట్ల ప్రతి జీవి పట్ల ప్రేమానురాగాలు అందిస్తూ మళ్లీ తప్పులు చేయకుండా జీవనం గడపాలని కోరినారు. మహా పడిపూజ చేసిన దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప మాల వలన మనకు ఎన్నో ఆదర్శ భావాలు ఏర్పడతాయి కులాలకు అతీతంగా ప్రతి వ్యక్తిని అయ్యప్పస్వామి అని సంబోధిస్తూ స్వామి అని పిలిచి అయ్యప్పస్వామి నామం శరణమయ్యప్ప అని నామస్మరణ చేస్తూ ఉంటే మన శరీరంలో అదో మధురానుభూతి కలుగుతుందన్నారు. మాల వేసుకున్న ప్రతి అయ్యప్ప భక్తుడు మాల వేసుకున్న సమయంలో చెడు వ్యసనాలు వదిలిపెట్టి ఎలా దీక్ష చేస్తామో మాల విసర్జన చేసిన తర్వాత కూడా అలాగే స్వామివారి నామం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ మాల వేసుకున్న తరువాత అయ్యప్ప భక్తులకు వారి ప్రవర్తనలో ఇంత మార్పు వస్తుందా అనే విధంగా మనం నడుచుకోవాలని మనల్ని చూసి పదిమంది మన మార్గంలో నడిచే విధంగా మనం ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్, 18 వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ,గురుస్వామి గురుస్వామి గురుస్వాములు తుర్పటి శంకర్,చింతల సాయిలు,ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము గౌడ్, సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్, కుంటల శశికాంత్, బోరెం రాజశేఖర్ రెడ్డి, గుత్తికొండ సుధీర్ కుమార్, కిలారి వెంకటరమణ,ఉష్కాగుల నాగరాజుగౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి,బోరేం దయాకర్ రెడ్డి,రామకృష్ణ, దేప అనిల్,పల్సం రాజేష్ గౌడ్, పాశం కృష్ణ,పాలమకుల అశోక్,దోర్నాల పాండు కడారి నరసింహ,తదితరులుపాల్గొన్నారు..

# శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం

### ::: బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 12 : చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో కంచరకుంట్ల కాలనీలో కంచరకుంట్ల వెంకట్ రెడ్డి గురుస్వామి వారి కుమారుడు కంచరకుంట్ల రామిరెడ్డి స్వామి వారి స్వగృహంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృతాభిషేకము సహస్రనామ స్తోత్రం అయ్యప్ప స్వామి అష్టోత్తరము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాదిమంది అయ్యప్ప భక్తులు భక్తులు పాల్గొన్నారు పూజా కార్యక్రమంలో గురు స్వాములు తూర్పాటి శంకర్ గురు స్వామి కామిశెట్టిభాస్కర్ గురుస్వామి, నామిరెడ్డి ధర్మారెడ్డి స్వామి, చౌటుప్పల పట్టణ గురు స్వాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వినరసింహ గౌడ్, బోయ దేవేందర్, మెగుదాల రమేష్ గౌడ్, గూడూరు జయపాల్ రెడ్డి, పెద్ద గౌని రమేష్ గౌడ్, చౌటుప్పల్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురుస్వామి బొబ్బిళ్ళమురళి మాట్లాడుతూ అయ్యప్ప భక్తులందరూ ఈ యొక్క దీక్ష కాలంలో గురు స్వాములు చెప్పిన విధంగా దీక్షా నియమాలు పాటించి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవాలని గురుస్వామి దారిలో నడిచి క్రమశిక్షణతో కూడిన భక్తులుగా మేలుగాలని కోరారు..

# ఈ నెల14 న ఉమ్మడి నల్గొండలో బీసీ రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశం

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్**

**మీడియా సమావేశంలో వెల్లడించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి గండి వీరేందర్ గౌడ్**



నల్గొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నహాకంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్త బిసి ముఖ్య నాయకుల సమావేశాన్ని శనివారం నల్గొండ జిల్లాలో నిర్వహించనున్నామని బీసీ రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా ఇన్చార్జి గండి వీరేందర్ గౌడ్ తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా క్షేత్రస్థాయి బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఈ నెల 14 శనివారం రోజున ఉదయం 10 గంటలకు. స్థానిక ఎస్. బి. ఆర్ గార్డెన్స్, బోయగూడా ,బస్టాండ్ రోడ్ , నల్గొండ నందు జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీసీ నాయకులను పెద్ద ఎత్తున గెలిపించుకోవడానికి బీసీ రాజ్యాధికార సమితి క్షేత్రస్థాయిలో గ్రామాల నుండి పార్లమెంట్ నియోజకవర్గాల వరకు ఇన్చార్జిలను రాష్ట్రవ్యాప్త కమిటీలను ఏర్పాటు చేస్తుందని ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే 7 ఉమ్మడి జిల్లాలలో దిగ్విజయంగా నిర్వహించి ఆయా జిల్లాల కమిటీలను ఏర్పరచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు దిశగా బీసీ నాయకులను సిద్ధం చేస్తుందని వీరేందర్ తెలిపారు. తాజా మాజీ బీసీ వార్డ్ మెంబర్లు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మున్సిపాలిటీ కౌన్సిలర్లు చైర్మన్లు కార్మిక సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు బీసీ ఉపాధ్యాయులు జర్నలిస్టులు అడ్వకేట్స్ మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు మరియు అన్ని బీసీ కులాల పెద్దలను ఈ సమావేశానికి ఆత్మీయంగా ఆహ్వానిస్తున్నామని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ మరియు అనేకమంది ప్రముఖ వక్తలు ,మేధావులు , జర్నలిస్టులు ,ఉద్యమకారులు హాజరు కానున్నారని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ నాయకులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ కర్నాటి యాదగిరి, నల్గొండ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి యువ నాయకులు మార్గం సతీష్ కుమార్, లింగంపల్లి చిరంజీవి, కొడుపుగంటి శ్రీధర్ ,గడగోజు విజయ చారి ,కర్నాటి జితేందర్ ,చిన్నోజు రాజు, దీకొండ నవీన్ కుమార్ ,ఖమ్మం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిల్ పంపిణీ

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి డిసెంబర్ 12: జగిత్యాల జిల్లా భీమరం మండలంలోని దేశాయిపేట గ్రామం నుండి భీమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కాలినడక ద్వారా కొంతమంది విద్యార్థులు వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారు.ఇట్టి విషయాన్ని గమనించిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు అన్నాడి జలపతి రెడ్డి నోటరీ క్లబ్ దృష్టికి తీసుక వెళ్ళాడు. స్పందించిన రోటరీ క్లబ్ వారు విద్యార్థులకు దేశాయిపేట గ్రామంలో గురువారం రోజునసైకిలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నంత స్థాయి ఎదిగే పేద విద్యార్థులకు ఇలాగే సహాయం చేయాలని కోరాడు.అనంతరం అన్నడి జలపతి రెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షుడిని, జిల్లా విద్యాధికారిని సన్మానించాడు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఏవి ఎల్ ఎన్ చారి, మాజీ అధ్యక్షుడు మంచాల కృష్ణ, మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బోయిన్పల్లి ఆనందరావు, గంగాధర్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ ఎన్నిక సమావేశం

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 12:( వార్త మిర్రర్ ) : నారాయణపురం మండల కేంద్రంలోని గుజ్జ గ్రామం బూత్ కమిటీల కోసం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 92వ బూత్ అధ్యక్షుడిగా బంగారు సతీష్ కుమార్, 93వ బూత అధ్యక్షుడిగా శ్రీపతి నరసింహారెడ్డి, 94వ బూత్ అధ్యక్షుడిగా చాడ శ్రీశైలం ను పార్టీ కుటుంబ సభ్యుల అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ో బిజెపి మండల ఉపాధ్యక్షుడు కుకుడాల మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శ్రీను, బిసి మండల నాయకులు చాడ అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్ చాడ రాములు, సీనియర్ నాయకులు కూకుడాల ఆదిరెడ్డి, కుకుడాల సత్యనారాయణరెడ్డి, చాడ నరసింహ, మాజీ వార్డ్ నెంబర్ దోటి శ్రీనివాస్, బంగారు నవీన్, పర్సనబోయిన శంకర్, పోలోజు వెంకటేష్, వెలిజాల శ్రీఖంత్,గంగదేవి మారయ్య, పర్సనబోయిన గోపాల్, చాడ మల్లేష్, గోపరాజు మల్లేష్, తోకల శేఖర్, పగిళ్ల శ్రీను, నీలా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ కార్తీకేయ జన్మదిన సందర్భంగా వాల్మీకి ఆవాసంలో అన్నదానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిది డిసెంబర్ 12 : శాసనమండలి సభ్యులు ఎల్ రమణ కుమారుడు కార్తికేయ జన్మదినం సందర్భంగా జగిత్యాల పట్టణం లోని వాల్మీకి ఆవాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఆశ్రయము కల్పించి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న వాల్మీకి ఆవాసంలో తన వంతు చేయూతను అందించాలనే ఉద్దేశంతో, తన జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు తన వంతు సహకారం ఉంటుందని కార్తికేయ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఎల్.కార్తికేయ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

### ::: మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 12 : ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందించి ప్రోత్సహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని బాలుర పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు ఉత్సవంలో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని అన్నారు. ఆటలను ప్రోత్సహించేందుకు గెలుపొందిన క్రీడాకారులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు రూ.15 వేల విలువగల బహుమతులను పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మండల విద్యాధికారి రాఘవులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, మాజీ జడ్ సి లు మ్యాకల రమేష్, కాటిపెల్లి రామ్ రెడ్డి, కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులు కుర్మా సుదర్శన్ రెడ్డి, క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, బొమ్మకంటి నవీన్, ఎద్దండి దివాకర్, డాక్టర్ ఉదయ్ కుమార్, కొయ్యేడి మహిపాల్, వాసం ప్రసాద్, ఎలిగేటి అనిల్, కొత్తపెల్లి రంజిత్, ఆడెపు రాంప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చెరుకు మహేశ్వర్ శర్మ, ఎద్దండి ముత్యపు రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు పారిపెల్లి గంగాధర్, పుర్రె రమేష్, రావిన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.